క్లుప్తంగా

వివాహ వేడుకలో ఎమ్మెల్యే అన్నా, జంకె



వధువు రాజేశ్వరిని ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే అన్నా

కొనకనమిట్ల: మండలంలోని వింజవర్తిపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు కోటపాటి వెంకటేశ్వరరెడ్డి కుమార్తె రాజేశ్వరి వివాహ వేడుకల్లో శనివారం జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబులు పాల్గొని అక్షితలు వేసి ఆశీర్వదించారు. వైస్ ఎంపీపీ ఉన్నం శ్రీనివాసులు, వెలుగొండ దేవస్థానం చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, దేవిరెడ్డి గోపాల్‌రెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

కార్పొరేట్ వైద్యం అందిస్తున్న ప్రభుత్వం

కొమరోలు: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ వైద్యం అందిస్తోందని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్, ఎంపీపీ కామూరి అమూల్య తెలిపారు. మండల కేంద్రం కొమరోలు ప్రభుత్వ వైద్యశాలలో శనివారం వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. అమూల్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం, వారి ఆరోగ్య సమస్యలు తీర్చడానికి జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ వంటి కార్యక్రమాలు చేపట్టిందని, కోట్ల రూపాయల నిధులు వెచ్చించిందని తెలిపారు. రెడ్డిచెర్ల సర్పంచ్ ఉమాదేవి, వైద్యాధికారి డాక్టర్ చైతన్యదీపక్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నాజర్‌బాబు

అర్ధవీడు (కంభం): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా షేక్ నాజర్‌బాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఉప్పుగుండూరు జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఈయనను అర్ధవీడుకు బదిలీ చేయడంతో శనివారం బాధ్యతలు చేపట్టారు.

తురిమెళ్ల కళాశాల ప్రిన్సిపాల్‌గా సోని

కంభం: మండలంలోని తురిమెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ జి.సోని శనివారం విధుల్లో చేరారు. గుంటూరు జేజేసీ గర్ల్స్ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకురాలిగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ప్రిన్సిపాల్‌గా నేడు తురిమెళ్లకు బదిలీ చేయడంతో నేడు బాధ్యతలు స్వీకరించారు.

జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడిగా యర్రంరెడ్డి



యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడిగా యర్రగొండపాలేనికి చెందిన యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆయనకు ఉత్తర్వులు అందాయి. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనను రైతులకు సేవలు అందించే పదవిని అప్పచెప్పారని, ఆయన ఆదేశాల మేరకు రైతులకు సేవలు అందిస్తానని తెలిపారు. తనకు పదవి రావటానికి కారకులైన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వ్యక్తిపై కత్తితో దాడి

అర్ధవీడు (కంభం): పాతకక్షల నేపథ్యంలో నిద్రిస్తున్న వ్యక్తిపై కత్తితో దాడి చేసిన సంఘటన మండలంలోని బొమ్మిలింగంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. వివరాలు.. గ్రామానికి చెందిన గోదేసి రాజేంద్రప్రసాద్ తన ఇంట్లోని వరండాలో నిద్రిస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన మర్థనపల్లి చిన్న రమణయ్య కత్తితో దాడి చెయ్యగా రాజేంద్రప్రసాద్ బుజానికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించారు. గతంలో వీరి మధ్య ఘర్షణలు జరిగి అర్ధవీడు పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదైనట్లు తెలిసింది.

కేరళ వృద్ధుడిని ఆదరించిన వృద్ధాశ్రమం



వృద్ధుడిని ఆశ్రమానికి చేర్చుతున్న కమలాకర్, కాశయ్య

కురిచేడు: కేరళ నుంచి బతుకు దెరువుకోసం ఆంధ్రాకు వచ్చి వయసు పైబడటంతో పనిలో నుంచి తొలగించటంతో రైల్వే ప్లాట్‌ఫాంపై బతుకు వెళ్లదీస్తున్న వృద్ధుడిని మండలంలోని శ్రీ కరుణ వృద్ధాశ్రమ నిర్వాహకుడు కాశయ్య ఆదరించారు. నరసరావుపేటకు చెందిన బంగారు షాపు వ్యాపారి రమేష్‌రెడ్డి, గుంటూరు రిటైర్డ్ ఎంఈఓ కమలాకర్‌లు ఆశ్రమ నిర్వాహకుడు కాశయ్యకు ఫోన్‌లో సమాచారం అందించగా శనివారం ఆ అనాథ వృద్ధుడు కుమార్‌ను ఆశ్రమానికి తీసుకొచ్చి ఆదరించారు. అనాథలను ఆదరిస్తున్న కాశయ్య సేవలను పలువురు కొనియాడుతున్నారు.

జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటా

- దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి



మాట్లాడుతున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, పక్కన జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: తనకు వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణ పడి ఉంటానని డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని గజమాలలతో ఘనంగా సత్కరించారు. శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎవరికి ఏపని కావాలన్నా ఏ నాయకుడితో పని లేదన్నారు. నేరుగా తన ఇంట్లోకి వచ్చి కలిసి మాట్లాడవచ్చని తెలిపారు. తనకు కులాలు లేవు.. మతాలు లేవు.. వైఎస్సార్ సీపీ నా కులమన్నారు. జగనన్న పక్కన అసెంబ్లీలో కూర్చోటానికి కుర్చీ ఉంటే చాలన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ తన కుమారుడిని వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ప్రకటించి దర్శి నియోజకవర్గంలో సేవ చేసుకునే భాగ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలపారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా, కాపా పిచ్చిరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్‌లు వెన్నపూస వెంకటరెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి, యన్నాబత్తిన సుబ్బయ్య, తూము వెంకట సుబ్బారెడ్డి, ఎంపీపీలు గోళ్లపాటి సుధాఅచ్చయ్య, బెల్లం కోటేశ్వరమ్మ, సుంకర సునీతా బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీలు కొరివి మునలయ్య, సోము దుర్గారెడ్డి, యడమకంటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్‌లు గుంటు పోలయ్య, మేరువ సుబ్బారెడ్డి, ఎదురు కోటిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సంఘ జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు గోళ్లపాటి మోషే, ఇత్తడి దేవదానం, పోశం మధుసూదనరెడ్డి, కోట రామిరెడ్డి, జెడ్పీటీసీలు తాతపూడి రత్నరాజు, నాగిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, దారం వాసుదేవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చెరుకూరి జగన్, వెంకయ్య పాల్గొన్నారు.

తాటిపర్తికి అభినందనల వెల్లువ

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తాటిపర్తి చంద్రశేఖర్‌ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడంపై నియోజకవర్గం ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో అభిమానులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేశారు. తాటిపర్తి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ టిక్కెట్ కేటాయించిందని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రచారాన్ని ముమ్మరం చేస్తానన్నారు. అత్యధిక మెజార్టీ రావటానికి ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, బూత్ కమిటీ సభ్యులు, అభిమానులు సహకరించాలని కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీలు దొంతా కిరణ్‌గౌడ్, కోట్ల సుబ్బారెడ్డి, జెడ్పీటీసీలు చేదూరి విజయభాస్కర్, యేర్వ చలమారెడ్డి, వాగ్యానాయక్, మాకం జాన్‌పాల్, పార్టీ మండల అధ్యక్షులు కె.ఓబులరెడ్డి, ఎస్.పోలిరెడ్డి, పి.కృష్ణారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, పల్లె సరళ, ఏఎంసీ డైరెక్టర్లు జయరావు, కందుల సత్యనారాయణ ఉన్నారు.

పొట్టిశ్రీరాములుకు నివాళి



పొదిలి: పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న కృష్ణ చైతన్య



గిద్దలూరు: పొట్టి శ్రీరాములుకు నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

గిద్దలూరు రూరల్: పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పట్టణంలోని శాఖాగ్రంథాలయంలో గ్రంథపాలకురాలు ఎస్. ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పొట్టిశ్రీరాములు ఎప్పటికీ చిరస్మరణీయులని ప్రసన్నకుమారి అన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు తుమ్మలపెంట సత్యనారాయణ, వాడకట్ల రంగసత్యనారాయణ పాల్గొన్నారు.

పొదిలి రూరల్: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తమ ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని మార్కాపురం సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తనయుడు కృష్ణచైతన్య అన్నారు. శనివారం పొట్టిశ్రీరాములు 123 జయంతి సందర్భంగా పొదిలి వాసవికన్యాకా పరమేశ్వరి దేవస్థానం వద్ద ఉన్న గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి యక్కలి శేషగిరిరావు, మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు గునిపూడి చెంచు సుబ్బారావు, నిర్మమహేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ కంకణాల రమేష్, కొత్తూరి శ్రీనివాసులు, మువ్వలపార్డు, శ్యాం పాల్గొన్నారు.

ముండ్లమూరు: అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పులికొండ శ్రీనివాసరావు, ఆర్యవైశ్య జిల్లా నాయకులు దేవత శ్రీనివాసరావు, అమరా వెంకటేశ్వర్లు, మండల నాయకులు వలేటి రమేష్‌బాబు, పులికొండ శ్రీనివాసరావు, వెంకటరావు, నరహరినారాయణ, దళిత నాయకులు పాలెపోగు డగ్లస్ పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తర్లుపాడులోని గాంధీ పార్కులో ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జగన్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. లింగారెడ్డి కాలనీ హెచ్‌ఎం మౌలాలి, హెచ్‌ఎం సుధాకర్ పుల్లయ్య, రంగరత్తమ్మ పాల్గొన్నారు.



తర్లుపాడులో పూలమాలలు వేస్తున్న నాయకులు

ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నియామకం



షంషేర్‌ను సన్మానిస్తున్న బద్రీ, పీఎల్‌పీ యాదవ్

మార్కాపురం: రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏఎంసీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్‌ను నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. తనకు పదవి రావడంలో సహకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మార్కాపురం గిద్దలూరు, ఒంగోలు ఎమ్మెల్యేలు కేపీ నాగార్జున రెడ్డి, అన్నా రాంబాబు, బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంటు వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్, డిప్యూటీ సీఎం అంజద్ బాషాకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి షంషేర్ అలీబేగ్ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. 2014లో జంకె వెంకటరెడ్డి, 2019లో కేపీ నాగార్జున రెడ్డి గెలుపునకు కృషి చేశారు. ఇటీవలే ఏఎంసీ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఆయన సేవలను గుర్తించిన సీఎం జగన్.. అత్యంత కీలకమైన రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, ఏఎంసీ డైరెక్టర్ పీఎల్‌పీ యాదవ్, డాక్టర్ మగ్బుల్ బాషా ఆయనను ఘనంగా సన్మానించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన వాల్మీకిలుతో కేపీ

గిద్దలూరు రూరల్: మండలంలోని ముండ్లపాడు పంచాయతీ వెంకటాపురం గ్రామానికి చెందిన 60 కుటుంబాల వారు గిద్దలూరు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరి పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీకి విధేయులుగా ఉంటూ పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామ మాజీ సర్పంచి కలువ సుబ్బారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో మద్దిరాల రంగస్వామి, ఆదిరాజు, రాజశేఖర్, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, రాంమ్మోహన్, పుల్లయ్య, మద్దిరాల బ్రహ్మయ్య, వీరారెడ్డి, పెద్ద వీరయ్య, రంగయ్య, నాగేంద్ర, చిన్నరంగయ్య, కృష్ణ ఉన్నారు. మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.

పార్టీ పదవులపై హర్షం

పొదిలి రూరల్: వైఎస్సార్ సీపీ నియమించిన పార్టీ పదవుల్లో పొదిలి మండలానికి ప్రాధాన్యత లభించింది. పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసిన జాబితాల్లో వైఎస్సార్ సీపీ జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడుగా గుజ్జుల రమణారెడ్డి, కార్యదర్శిగా కొత్తపులి బ్రహ్మారెడ్డిని నియమించారు. అలాగే జిల్లా సేవాదళ్ అధ్యక్షుడుగా గుజ్జుల సంజీవ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా జూపల్లి ప్రతాప్‌ను నియమించారు. తమపై ఎంతో నమ్మకంతో పదవులు ఇచ్చిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు. తమకు ఈ పదవులు రావడానికి కారకులైన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మార్కాపురం, గిద్దలూరు శాసనసభ్యులు కేపీ నాగార్జున రెడ్డి, అన్నా వెంకటరాంబాబు, మాజీ మ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

కొనకనమిట్ల: రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా మండంలోని గనివానిపాడు గ్రామానికి చెందిన మంచికల చినకోటేశ్వరరావును ఎంపిక చేశారు. జిల్లా పార్టీ సేవాదళ్ సంయుక్త కార్యదర్శిగా మండలంలోని తువ్వపాడు గ్రామానికి చెందిన మందలపు శ్రీనివాసులరెడ్డి (సీసీకేఆర్) ఎంపిక చేశారు. తనకు పదవి రావటానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ నాగార్జున రెడ్డి, అన్నా రాంబబాబు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గొట్టిపడియలో జంకె ప్రచారం



జంకెను సన్మానిస్తున్న పార్టీ నాయకులు, తదితరులు

మార్కాపురం రూరల్: మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఏపీఐఐసీ చైర్మన్, జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి కోరారు. శనివారం గొట్టిపడియలో వైఎస్సార్ సీసీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, మాజీ సర్పంచ్ తుమ్మా వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు తప్పక అమలు చేయాలి

ముండ్లమూరు: మండల స్థాయి అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎన్నికల నిబంధనలు తప్పక అమలు చేయాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఎన్నికల అధికారులు, సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈసీఐ నిబంధనల ప్రకారం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం నిబంధనలు పాటించాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన ఎలాంటి ప్రచార వివరాలు ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాలల్లో ఉండకూడదన్నారు. మండల ఎన్నికల స్పెషలాఫీసర్, ఎంపీడీఓ శంకరరావు గ్రామాల్లో పర్యటించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో తహసీల్దార్ మధుబాబు, ఏఓ ఫరూక్, డీటీ స్రవంతి, కానిస్టేబుల్ మరియబాబు, సిబ్బంది శేషగిరిరావు, తేజ పాల్గొన్నారు.

తాటిపర్తి నిధులతో సంతలో వాటర్ ప్లాంట్



గోకుల సంతలో పూజ చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

పెద్దారవీడు: మండల పరిధి తోకపల్లి పంచాయతీ హనుమాన్ జంక్షన్ కుంట గోకుల కృష్ణ సంతలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి వై.పాలెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ శనివారం భూమిపూజ చేశారు. సంతలో రూ.3.50 లక్షలతో తాటిపర్తి చంద్రశేఖర్ సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆర్థిక సాయం అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు తోకల ఆవులయ్య, నాయకులు నరాల రామచంద్ర యాదవ్, యల్లేష్, పిచ్చయ్య పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌తో సత్వర పరిష్కారం

మార్కాపురం: లోక్‌అదాలత్‌ల ద్వారా సత్వర న్యాయం లభిస్తుందని, కక్షిదారులు దీనిని ఉపయోగించుకోవాలని మార్కాపురంలోని జిల్లాకోర్టు ఆరో అదనపు న్యాయమూర్తి ఎం. శుభవాణి అన్నారు. శనివారం మార్కాపురం కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి దేవేంద్రరెడ్డి, న్యాయవాదులు బి. కాశయ్య, ఎస్. మాబూవలి, ఎం. అన్వర్‌బేగ్, ఎస్‌కే బేగం కరీమున్నీసా బెంచ్ మెంబర్లుగా వ్యవహరించారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి



పొదిలి 9వ వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న కృష్ణ చైతన్య

పొదిలి రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని మార్కాపురం సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తనయుడు కృష్ణ చైతన్య కోరారు. శనివారం పొదిలి 9వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా కృష్ణ చైతన్యకు స్థానికులు పూలమాల వేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరించారు. రానున్న ఎన్నికల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా వెంకట రాంబాబు, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పోటీ చేయనున్నారని, తమ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు, కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, జిల్లా సేవదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు గుజ్జుల రమణారెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసులు, ఎస్‌కే నూర్జహాన్ బేగం, కార్యదర్శి కొత్తపులి బ్రహ్మారెడ్డి, మాజీ ఎంపీపీ ఎ. నరసింహారావు, మాజీ జెడ్పీటీసీ సాయి రాజేశ్వరరావు, ఉడుముల వరలక్ష్మమ్మ, పిచ్చిరెడ్డి, మల్లాపురం రసింహులు, పులిగోర్ల శ్రీనివాసరావు, జాకీర్, ఫిరోజ్, సింగారెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సంబరాలు



సంబరాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

దొనకొండ: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. దర్శి అసెంబ్లీ నియోజకవర్గానికి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అధికారికంగా ప్రకటన చేసినందుకు కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు.

మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం

మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని భూమనపల్లి ఎస్సీ కాలనీ, ఇండ్లచెరువు ఎస్సీ కాలనీలో శనివారం నిర్వహించారు. మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వివరించారు. సంక్షేమం, అభివృద్ధి చూసి ఓటు వేయండని ప్రజలను ఆయన కోరారు. ఆయన వెంట మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి గుంటు పోలయ్య, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, నూనె వెంకటరెడ్డి పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం



సచివాలయం వద్ద పూజలు చేస్తున్న ఎంపీపీ అమూల్య

కొమరోలు: గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యమవుతుందని ఎంపీపీ కామూరి అమూల్య అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లెలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ సెంటర్, గ్రామ సచివాలయ భవనాలను ఆమె శనివారం ఉదయం ప్రారంభించారు. ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ సామాన్య ప్రజానీకం మండల కేంద్రాల్లోని కార్యాలయాల వద్ద తిరుగుతూ కష్టపడకుండా ఉండకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి పాలనలో సమూల మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. దీనిలో భాగంగానే గ్రామ సచివాలయ వ్యవస్థను నెలకొల్పి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమాన్ని అందిస్తున్నారన్నారు. సర్పంచ్ రమణమ్మ, ఎంపీటీసీలు నిర్మల, శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రామనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేపీ సతీమణి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కేపీ కుటుంబ సభ్యులు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని కొండ మీద శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సతీమణి కల్పన, ఆయన అక్క పద్మలు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని కొంగలవీడు రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంతి జగన్మోహన్‌రెడ్డి కావాలని, గిద్దలూరులో నాగార్జున రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తూ పురాతన ఆలయంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆశీస్సులు కోరుతూ పూజలు నిర్వహించి ఇంటింటా ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు గుల్లా రామకృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి, సునిల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలి

బేస్తవారిపేట: ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని తహసీల్దార్ బి.పద్మావతి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలు, మండల అధికారులతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గ్రామాల్లో వాల్‌పోస్టర్లు, కటౌట్స్, బ్యానర్స్, జెండాలు తొలగించాల్సిన బాధ్యత వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్‌లు ఎటువంటి సంక్షేమ పథకాలకు దరఖాస్తులు తీసుకోకూడదన్నారు. వలంటీర్లకు ఎన్నికలకు సంబంధించిన విషయాల్లో ఎటువంటి ప్రమేయం ఉండకూడదన్నారు. కొత్త జాబ్‌కార్డ్స్, నివేశన స్థలాలు, పక్కా గృహాలకు ఆన్‌లైన్‌లో నమోదు చేయవద్దని సూచించారు. ఎంపీడీఓ పార్వతి, ఈఓపీఆర్డీ రామాంజనేయులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఆదరించండి



ప్రజలకు అభివాదం చేస్తున్న వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాదరెడ్డి

కురిచేడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఏది చేస్తాడో అదే చెబుతాడని, చేసిన దానికే తిరిగి ఓటు అడుగుతాడని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని వెంగాయపాలెం, పడమర వీరాయపాలెం గ్రామాల్లో శనివారం సాయంత్రం ఆయన జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. వారికి గ్రామస్తులు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో అభివృద్ధి కనిపిస్తోందని, ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం ,పాల సేకరణ కేంద్రం ఇలా ప్రభుత్వ భవనాలు దర్శన మిస్తాయన్నారు. 20 ఏళ్లుగా బూచేపల్లి కుటుంబం దర్శి నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తోందని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. మరోసారి సేవచేసే భాగ్యం తన కుమారుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డికి, చెవిరెడ్డి భాస్కరరెడ్డికి కలిగించాలని కోరారు. సర్పంచ్ బొరిగర్ల శివలక్ష్మి, ఎంపీటీసీ తాళ్లూరి నాసరమ్మ, ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట నాగిరెడ్డి పాల్గొన్నారు.